597) భూపాళం

ప॥ ముదమలర కాలముల మీరిటు మోసపోక। హృదయమలర భజింపరో మీ-।
రిటు ధనుర్మ్మాసముల విధులన్ ॥

చ॥ వేగ నాలుగు ఘడియ లనగా। వేద వేద్యులు లేచి సరగున।
ఆగమోక్త విధులను తమ దేహాను గుణములుగా। వేగమున సంధ్యాదులొగిగా-।
వించి విమలాంబోధి శయనుని। బాగుగా బూజించరో యెడ-।
పక ధనుర్మ్మాసముల విధులనె ఘనులు ॥

చ॥ పరగు చీనాంబరములను నతి-। పరిమళమ్ముల బుష్పముల కడు।
వెరవుగా వేంకటపతికి నైవేద్య సంగతుల। అరుదుగా ధూపముల బహు దీ-।
పాదులను తాంబూల విధులను। పరగ బూజింపుడు సమస్త।
ప్రభు ధనుర్మ్మాసముల విధులన్ ఘనులు ॥